



విలేకరుల సమావేశంలో సిసిఎఫ్ నాగేశ్వరరావు

జయహో ఇస్రో



జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3
అగ్రదేశాలకు సాధ్యం కాని అద్భుత ఘట్టం
చంద్రమామపై మన జాతీయజెండా రెపరెపలు

'చందమామ రావే.. జాబిల్లి రావే.. కొండెక్కి రావే.. గోగుపూలు తేవే.. అని ఇన్నాళ్లూ చిన్నారులకు అన్నం తినిపిస్తూ పాట పాడేవాళ్లు తల్లులు.. ఇపుడు ఏకంగా 'చందమామ'నే ముద్దాడి జాతీయ జెండా ఎగురవేసిన దేశంగా ఇస్రో కీర్తి సాధించింది. అగ్రదేశాలకు సాధ్యం కాని అద్భుతాన్ని 'భారత్' శాస్త్రవేత్తలు చేసి చూపించారు.. బుధవారం సాయంత్రం చంద్రునిపై చంద్రయాన్-3 ల్యాండ్ అయిన వేళ నిజంగానే అమృత ఘట్టం.. సైన్స్ ద్వారా ఏదైనా సాధ్యమేనని మరోసారి రుజువయ్యింది. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా అంబరాలు సంబరాన్నంటాయి.





జనం సంబరాలు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట , యంత్రాంగం

అంతరిక్ష పరిశోధనలో అగ్రరాజ్యాలకు ధీటుగా భారత శాస్త్రవేత్తలు చంద్రయాన్-3 పరిశోధనలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు ఎవరు టచ్ చేయని జాబిల్లి దక్షిణ ధ్రువం పై భారత శాస్త్రవేత్తలు ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహం బుధవారం సాయంత్రం 6.04 గంటలకు సాఫ్ట్ లాండింగ్ అయింది. ఈ క్షణం కోసం 140 కోట్ల మంది భారతీయులు ఆసక్తిగా ఎదురు చూశారు. ప్రపంచంలోని నాసా, ఈసా వంటి కొమ్ములు తిరిగిన అంతరిక్ష పరిశోధన సంస్థలు భారత్ వైపు దష్టి మళ్లించాయి. ఇటీవలే రష్యా ప్రయోగించిన లునా-25 ఉపగ్రహం చంద్రునిపై కుప్పకూలడంతో ఆ ప్రభావం మన చంద్రయాన్-3 పై ఉంటుందేమో అని కొందరు సందేహం వ్యక్తం చేశారు. అయితే ప్రపంచ దేశాలకు ధీటుగా ఇస్రో శాస్త్రవేత్తలు సమాధానం ఇచ్చారు.

జూలై 14న శ్రీహరికోటలోని అంతరిక్ష పరిశోధన యజ్ఞంలో భారత శాస్త్రవేత్తలు చరిత్ర సష్టించారు. ఇంతవరకు అగ్రరాజ్యాలు సైతం సాధించలేని చంద్రుని దక్షిణ ధ్రువం మీద పరిశోధనలు మన శాస్త్రవేత్తలు నిరంతర కషితో పోరాటం చేశారు. గత నెల 14న మన తిరుపతి జిల్లా శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుండి ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహం 40 రోజుల ప్రయాణంలో ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా చంద్రుని దగ్గరగా వెళ్లి భారత జెండాను రెపరెపలాడించింది. ఇప్పుడు చీకటిగా ఉండే జాబిల్లి దక్షిణ ధవం మీద వెలుగులు విరజిమ్మే అవకాశం మన చంద్రయాన్‌కు వచ్చింది. అంతరిక్ష పరిశోధనల్లో ఆరితేరిన అమెరికా, రష్యా, చైనా దేశాలకు ఇది సాధ్యం కాలేదు. అందుచేతనే ఈసా, నాసా వంటి కొమ్ములు తిరిగిన అంతరిక్ష పరిశోధన సంస్థలో ప్రస్తుతం చంద్రయాన్-3ని ప్రపంచ దేశాలు కన్నెత్తి చూసేలా చేశాయి. ఇస్రో శాస్త్రవేత్తలు ఎంతోమంది చంద్రయాన్-3 అనుకున్న లక్ష్యం సాధిస్తుందని దీమా వ్యక్తం చేశారు. గతంలో జరిగిన చంద్రయన్-2 ప్రయోగం చివరి దశల్లో నిరాశ పరిచినప్పటికీ అప్పటి ఆర్బిటర్ నాలుగేళ్లుగా పరిశోధనలు చేస్తూనే ఉంది. అప్పట్లో చైర్మన్ గా ఉన్న శివన్ అసంతప్తి చెందినప్పటికీ, ప్రస్తుత చంద్రయాన్-3 ప్రయాణంపై ప్రస్తుతం ఇస్రో చైర్మన్ వరుస విజయాలు సాధిస్తున్న ఎస్.సోమనాథ్ మొదటి నుండి నమ్మకంతో ఉన్నారు. కొన్ని మార్పులు సాఫ్ట్ లాండింగ్ కు అనుకూలంగా ఉన్నాయని ఆయన చెబుతూనే వచ్చారు. అటు కేంద్ర ప్రభుత్వం పెద్దలతో ఇటు సహచర శాస్త్రవేత్తలతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ ప్రయోగంపై ధీమాను వ్యక్తం చేశారు.

దేశం గర్వించదగ్గ క్షణం : ఎంపి గురుమూర్తి

చంద్రయాన్ - 3 విజయోత్సవ క్షణాలను ఢిల్లీలోని తన కార్యాలయంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి వీక్షించారు. చంద్రయాన్ - 3 విజయం ప్రతి ఒక్క భారతీయుడు గర్వించదగ్గ విషయమని , ఈ విజయానికి అహర్నిశలు కష్టపడిన ఇస్రో శాస్త్రవేత్తల బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

పెద్దఎత్తున సంబరాలు

తిరుపతి జనసేన ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉత్సవాలు చేసుకున్నారు. తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి, కొండ రాజమోహన్, సుభాషిణి, చందన, దుర్గ, రమేష్, గుట్టా నాగరాజు, రాజేష్ ఆచారి తదితరులు పాల్గొన్నారు. జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పుసుపులేటి హరిప్రసాద్ సంతోషం వ్యక్తం చేశారు.

చంద్రయాన్-3 ఆకారంలో విఎస్ఆర్ విద్యార్థులు

గూడూరు టౌన్ : గూడూరు రెండో పట్టణ పరిధిలోని విఎస్ఆర్ పాఠశాలలో చంద్రయాన్ 3 విజయవంతం కావాలని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తూ 'చంద్రయాన్ 3' ఆకారంలో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ నందిమండలం బాలకృష్ణంరాజు, కరస్పాండెంట్ అన్నపూర్ణ , ప్రిన్సిపల్ శాంత కుమార్ పాల్గొన్నారు.



పుత్తూరు టౌన్‌లో... శేషసాయి హైస్కూల్ విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారని ఉపాధ్యాయులు బి.ప్రభాకర్‌బాబు తెలిపారు. విక్రం చంద్రయాన్ 3 ప్రయోగం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విక్రం లాండర్ భూమి నుంచి 3.8 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న చంద్రుని మీద సురక్షితంగా లాండ్ అయ్యిందన్నారు. ఎంఎం ఇంద్రజిత్, ఎఒ భానుమూర్తి పాల్గొన్నారు.

పలువురి అభినందనలు

దేశమంతటా ఉద్విగ్నంగా ఎదురుచూసిన క్షణాలను జయప్రదం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అభినందించారు. శాస్త్ర విజ్ఞానం పురోగమిస్తున్న తరుణంలో మరిన్ని విజయాలు సాధించాలన్నారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలు వేర్వేరు ప్రకటనల్లో హర్షం ప్రకటించారు.

'చంద్రయాన్' కేక్ కు ఫస్ట్ ప్రైజ్



ప్రజాశక్తి-తిరుపతి టౌన్

జంక్ ఫుడ్స్ కన్నా మిల్లెట్స్ ఫుడ్ మిన్న అనే సందేశంతో మెప్మా సంస్థ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా మహిళలకు బేకరీ ఫుడ్స్ తయారీపై శిక్షణ ఇచ్చి చివరి రోజు బుధవారం స్థానిక శ్రీ బాలాజీ మెడికల్ అసోసియేషన్ భవనం నందు మెల్లెట్స్ తో బెస్ట్ ఫుడ్ తయారుచేసిన మహిళా మణుల కాంపిటీషన్ ఏర్పాటు చేశారు. ఇందులో మొదటి బహుమతి వరలక్ష్మి చేసిన చంద్రయాన్ కేకుకు దక్కింది. విజయవాడ నుంచి వచ్చిన అఖిలభారత మహిళా వ్యాపారవేత్తల సమైక్య. అధ్యక్ష కార్యదర్శులు రాధిక , అపర్ణ. తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది చాంబర్ ఆఫ్ కామర్స్. రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి చౌదరి, జిల్లా అధ్యక్షులు మోహన్ కుమార్ రాజు సెక్రటరీ వాసుదేవ , డైరెక్టర్ రఘురాం , మధుసూదన్ , కష్ణవేణి లతోపాటు. సభకు ప్రత్యేక అతిథులుగా రామచంద్రారెడ్డి హాజరయ్యారు. మొదటి, ద్వితీయ, తృతీయ ప్రైజులు వరలక్ష్మి , కవిత , తనుజలకు దక్కగా వీరితోపాటు కవిత , శకుంతల , గీత , మహాలక్ష్మి , మాలతీలు కన్సోలేషన్. గిఫ్ట్ లను కైవసం చేసుకున్నారు

'వైల్డ్‌లైఫ్' పరిధిలో నడకదారి'కంచె' అంశం

త్వరలోనే చిరుత, బంటిని పట్టుకుంటాం
మీడియాతో సిసిఎఫ్ నాగేశ్వరరావు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)


తిరుమలకు కాలినడకన వెళ్లే శ్రీవారి భక్తులు గుంపులుగా వెళ్లాలని, కాలినడకన కంచె అంశం వైల్డ్‌లైఫ్ పరిధిలోనిదని, త్వరలోనే అటవీ శాఖ ఆధ్వర్యంలో చిరుత, ఎలుగుబంటిని పట్టుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నామని అటవీశాఖ సిసిఎఫ్ నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం తిరుపతి-కరకంబాడి మార్గంలోని ఎర్రచందనం గోదాముల ప్రాంగణంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎఫ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికే మూడు చిరుతపులులను బోనుల ద్వారా బంధించామన్నారు. ఇంకా చిరుతల సంచారం ఉందన్న నేపథ్యంలో అటవీ శాఖ సిబ్బంది దాదాపు 100 మంది అడవిలో విధులు నిర్వహిస్తున్నారని, 300 ట్రాప్ కెమెరాలను చిరుతలను గుర్తించేందుకు ఏర్పాటు చేశామన్నారు. ఈ కెమెరాలలో ఒకే చిరుత 50 ఛాయాచిత్రాలలో ఉన్నట్టుగా గుర్తించామన్నారు. అటవీ శాఖ చేస్తున్న ప్రయత్నాలకు టిటిడి అటవీశాఖ, విజిలెన్స్ విభాగ సిబ్బంది సహకరిస్తున్నారని, త్వరలోనే చిరుతను, ఎలుగుబంటిని పట్టుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. తిరుమల కాలినడక మార్గంలో భక్తులపై వన్యప్రాణులు దాడి చేయకుండా కంచె ఏర్పాటు అంశం అనేది వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా పరిధిలోనిదన్నారు. వారు అడవిలో వన్యప్రాణులకు ఎటువంటి హాని కలగకుండా తగిన మార్గదర్శకాలను జారీ చేస్తూ కంచె ఏర్పాటుకు ప్లాన్ ఇస్తారన్నారు. ఇటీవల పట్టుకున్న రెండు చిరుతలలో బాలిక లక్షితను దాడి చేసి చంపిన చిరుత ఏదనే విషయంపై రెండు వారాల్లో రిపోర్టు రానున్నదని, అప్పుడు నిర్ధారించి వివరాలు తెలుపుతామన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్ రెడ్డి మాట్లాడుతూ వన్యప్రాణుల నుండి శ్రీవారి భక్తులకు ఎటువంటి హాని కలగకుండా అటవీ శాఖ, టీటీడీ చేపడుతున్న నిర్ణయాలపై అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీనివాస్, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.



'చలో విజయవాడ'కు మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్

పురపాలక సంఘంలో పనిచేసే కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సి.ఐ.టి.యు (అనుబంధం) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు తిరుపతి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి బి.గోపీనాథ్ , గూడూరు సీపీఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ ఆధ్వర్యంలో బుధవారం 110 మంది గూడూరు నుండి విజయవాడకు బయలు దేరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పురపాలక కార్మికుల సమస్యలు కోసం గురువారం విజయవాడలో ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. మున్సిపల్ కార్మికులు సమాన పనికి సమాన వేతనం, క్లాప్ ఆటో డ్రైవర్లకు 18,500 ఇవ్వాలని పేర్కొన్నారు. మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఇంజినీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ ఏడు ప్రకారం స్కిల్, సెమీ స్కిల్డ్, రిస్క్ హెల్త్ అలవెన్స్ అమలు చేయాలని తెలిపారు. సి.పి.ఎస్ రద్దు చేసి ఓ.పి.ఎస్ అమలు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య , సి.ఐ.టి.యు పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్ ,కె.వి.పి.ఎస్ నాయకులు అడపాల ప్రసాద్,పట్టణ మున్సిపల్ సంఘం అధ్యక్షులు ప్రసాద్ జిల్లా కమిటి సభ్యులు మురళి,మహేంద్ర, పట్టణ కమిటి సభ్యులు మణి,అంకయ్య, శ్రీనివాసులు, కిషోర్, వెంకట రమణ , బి.చంద్రయ్య , తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీలతో సమావేశం

రాజకీయ పార్టీలు సహకరించాలి : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు సహకరించాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. నగరపాలక సంస్థలోని కమిషనర్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణపై కమిషనర్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష లో రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్ని సమస్యలను కమిషనర్ దష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని పారదర్శకమైన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అందరూ సహకరించాలని అన్నారు. బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ తిరిగి ప్రస్తుతం వున్న ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించిన సమాచారం సేకరిస్తున్నారని, పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు వారికి సంపూర్ణంగా సహకరించినట్లయితే ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించగలమన్నారు. రాజకీయ పార్టీలన్నీ ప్రతి పోలింగ్ స్టేషన్ కు బూత్ లెవెల్ ఏజెంట్ లను నియమించాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణలో ఏవైనా సమస్యలు ఉన్న ఏ.ఈ.ఆర్.ఓ ల దష్టికి తీసుకురావాలన్నారు. అర్హులైనప్పటికీ ప్రస్తుత ఓటర్ల జాబితాలో నమోదు కాని వారు, 18 సంవత్సరాలు నిండి ఓటర్లుగా నమోదు కావలసినవారు, నివాసం మారినవారు, ఇటీవల మరణించిన వారి సమాచారాన్ని సేకరించి, ఓటర్ల జాబితాలో తప్పులను సరి చేస్తున్నామని అన్నారు. అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళిశ్వర్ రెడ్డి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, తహశీల్దార్ వెంకటరమణ, ఈ.డి.టి. జీవన్ పాల్గొన్నారు.


ఆంధ్రకేసరికి ఘన నివాళి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతిని పురస్కరించుకుని జిల్లా యస్పి ఆదేశాల మేరకు అదనపు ఎస్పి వెంకట్రావు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆంధ్ర కేసరి చిత్రపటానికి బుధవారం ఘన నివాళి అర్పించారు. టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధుడుగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా వెళ్లి తన గుండెను చూపించి "ఆంధ్ర కేసరి" బిరుదు పొందారు. అనంతరం 1946 సంవత్సరంలో ఉమ్మడి మద్రాసు ప్రెసిడెన్సీ కి ముఖ్యమంత్రిగా, 1953లో ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి గాను విశిష్ట సేవలు అందించారు. ఏవో కిషోర్ కుమార్, డీఎస్పీలు రవీంద్రారెడ్డి, చంద్రశేఖర్, సిఐలు రామకష్ణ ఆచారి, చంద్రశేఖర్ పిల్లై పాల్గొన్నారు.

టంగుటూరి ప్రకాశం పంతులును స్మరించుకోవడం మన బాధ్యతని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. చిన్న వయస్సులోనే నాటకాలు వేస్తూనే, చదువు కొనసాగించి న్యాయవాదిగా ఎదిగి స్వాతంత్ర్య సమరంలో చురుగ్గా పాల్గొన్నారన్నారు. తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం స్థాపన, సేద్యపు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, విజయవాడ వద్ద కష్ణానది పై బ్యారేజి నిర్మాణంలో తనవంతు కషి చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికార ఇన్చార్జి అధికారి, భాస్కర్ రెడ్డి, ఉప కార్మిక కమిషనర్ బాలు నాయక్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాలకొండయ్య పాల్గొన్నారు.

క్యాంపస్‌లో... ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి 152 వ జయంతి సందర్భంగా ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య కె రాజారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలవేసి, సేవలు గుర్తు చేసుకున్నారు. ఎస్వీయూ స్థాపనలో వారి నిబద్ధత , దీక్ష మరువలేనివని అన్నారు.



ఆర్టీసీ ప్రాంగణంలో చెత్తకు నిప్పు

మేనేజర్‌కు నోటీసులు, రూ.5 వేలు జరిమానా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

స్వచ్ఛతపై నిర్లక్ష్యం వహించి, పారిశుద్ధ్య నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ హెచ్చరించారు. తిరుపతి ఆర్టీసి ప్రాంగణం, పింక్ టాయిలెట్స్ సమీపంలో పెద్ద ఎత్తున చెత్త వేసి నిప్పు పెట్టిన ఘటనపై తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఆదేశాల మేరకు బుధవారం హెల్త్ ఆఫీసర్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్లో ఉత్పత్తి అయిన చెత్తకు ప్రాంగణంలో నిప్పు పెట్టారని, మంగళవారం మధ్యాహ్నం నుంచి అర్ధ రాత్రి వరకు నిప్పు రగిలి, దట్టమైన పొగలు ఆ ప్రాంతాన్ని కమ్మేశాయన్నారు. వాటర్ ట్యాంకర్ ద్వారా మిగిలిన మంటలను అదుపు చేసి, అక్కడున్న వ్యర్థాలను తొలగించడం జరిగిందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయడం, ఆ చెత్తకు నిప్పు పెట్టడం చట్టవిరుద్ధమని, నిబంధనలను అతిక్రమించిన ఆర్టీసీ మేనేజర్ కు నోటీసులు జారీ చేయడంతో బాటు కమిషనర్ హరిత ఆదేశాల మేరకు ఆర్టీసీకి రూ. 5వేలు జరిమానా విధించామన్నారు. చెత్త విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే జరిమానాలతో పాటు చట్టపైనమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేట్ సంస్థలైన, ప్రభుత్వ సంస్థలైన నిబంధనలను పాటించాల్సిందేనని, చెత్తను పారిశుద్ధ్య కార్మికులకు మాత్రమే ఇవ్వాలని, స్వచ్ఛ తిరుపతికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ సుమతి పాల్గొన్నారు.



కేంద్ర విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి

తిరుపతిటౌన్ : జిల్లాలలో వున్న కేంద్ర విద్యాసంస్థలలో అవసరమైన మౌలిక వసతులు పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి సూచించారు. బుధవారం మధ్యాహ్నం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి హాజరయ్యారు. సి.ఎస్. మాట్లాడుతూ పలు జిల్లాలలో వున్న కేంద్ర విద్యాసంస్థలలో అవసరమైన మౌలిక వసతులు ఆలస్యం లేకుండా పరిష్కరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వివరిస్తూ తిరుపతి ఐఐటి కి కేటాయించిన భూమిలో 1.8 ఎకరాలకు సంబంధించి పరిహారం చెల్లించడం జరిగిందని పరిహారం పెంపు కావాలని సదరు వ్యక్తి కోర్టులో వేసిన కేసు పెండింగ్ లో వుందని, ఐజర్ సంస్థ కోరిన మేరకు 200.55 కేటాయింపు పూర్తిచేసామని, మరో 28 ఎకరాలు అవసరమని కోరుతున్నారని మరో సారి భూసర్వే చేపట్టి సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తామని వివరించారు. కాంపౌండ్ , నీటి వసతి , 33 కె.వి.విద్యుత్ సబ్ స్టేషన్లు వంటి వసతులు కల్పించడం జరిగిందని వివరించారు.

దేశ రాజధానికి మట్టి కలశాలు తరలింపు

వెంకటగిరి రూరల్ : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా దేశానికి 75 సంవత్సరాలు స్వతంత్రం వచ్చిన సందర్భంగా నా భూమి నా దేశం అని నినాదంతో బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డక్కిలి, బాలాయపల్లి, వెంకటగిరి మండలాల ఎంపీడీవోలు ఏపీవోలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వెంకటగిరి ఎంపీపీ తనూజ మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో ప్రధాని నరేంద్రమోది ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకం ద్వారా అమతోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డక్కిలి జెడ్పిటిసి కలిమిలి రాజేశ్వరి, ఎంపీపీ రాజశేఖర్ పాల్గొన్నారు.



టాటా మోటార్స్ సీఎన్‌జీ వెహికల్స్ విడుదల

తిరుపతి సిటీ : టాటా మోటార్స్ వారు సరికొత్తగా రూపొందించిన ఐ -సి ఎన్ జి వెహికల్స్‌ను జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ బసిరెడ్డి చేతుల మీదుగా బుధవారం మార్కెట్లోకి విడుదల చేశారు. స్థానిక మార్కెట్ యార్డ్ సమీపంలోని టాటా మోటార్స్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టాటా మోటార్స్ సరికొత్త వెహికల్ ను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు, నాణ్యతకు మన్నికకు మారుపేరు ఉన్న దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టాటా మోటార్స్ తిరుపతి షోరూం నిరాహుకులు వెంకటరమణ మాట్లాడుతూ సిఎన్జి వెహికల్స్ లో ఆల్ట్రోజ్, పంచ్, టియాగో, టిగోర్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఇందులో సెగ్మెంట్ ఫస్ట్ ట్విన్ సిలిండర్ టెక్నాలజీని తీసుకువచ్చారని తెలిపారు. ఇంజన్ వారంటీ మూడు సంవత్సరాలు, లేదా లక్ష కిలోమీటర్లు. ఇందులో వైర్లెస్ మొబైల్ చార్జర్, ఎయిర్ ప్యూరిఫైయర్, ఐ ఆర్ ఏ, మొబైల్ యాప్, రేర్ ఏసివెంట్, అల్లై వీల్స్, ఆటోమేటిక్ హెడ్ లాంప్స్, ఆటోమేటిక్ వైపర్స్ సౌకర్యం ఉందన్నారు. ఆరు లక్షల 50 వేల నుంచి ఎనిమిది లక్షలు వరకు ధర నిర్ణయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ సాగర్, సర్వీస్ సిజిఎం హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన సునీల్ చక్రవర్తి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్ర రవాణా శాఖ సభ్యులుగా నియమితులైన ముత్తంశెట్టి సునీల్ చక్రవర్తి బుధవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ వెంకటరమణారెడ్డికి పుష్పగుచ్చం అందించారు.



ఘనంగా 'చిల్లీస్' అంజి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

ఏపీ హోటల్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిల్లీస్ హోటల్ అండ్ రెస్టారెంట్స్ అధినేత 'అంజి' పుట్టినరోజు వేడుకలు స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్ లోని చిల్లీస్ అండ్ రెస్టారెంట్ హోటల్లో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిల్లీస్ అంజి కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అభయక్షేత్రం, అక్షయక్షేత్రం మాతశ్య ఓల్డ్ ఏజ్ హెూమ్, తెలుగు తల్లి ఆశ్రమం, పాస్ మనోస్ వికాస్ ఆరు అనాథ ఆశ్రమాలకు వీల్ చైర్స్ అందజేశారు. ఆంజి మిత్రులు, శ్రేయోభిలాషులు చిల్లీస్ రెస్టారెంట్ లో ఏర్పాటు చేసిన బ్లడ్ క్యాంప్‌లో 40 మందికి పైగా రక్తదానం చేసారు. నగరంలోని పలు ఆటో స్టాండ్ యూనియన్ లకు చెందిన 200 మంది ఆటో డ్రైవర్లు ర్యాలీగా చిల్లీస్ వద్దకు వచ్చి గజపూలమాలలు, పుష్పగుచ్చాలు, శాలువాతో ఆంజి ని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. 1000 మంది పాదచారులకు చిల్లీస్ చలివేంద్రం వద్ద మజ్జిగ ప్యాకెట్లను మిత్రులతో కలిసి ఆంజి పంపిణీ చేసారు. తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వద్ద ఫ్రీడం ఫ్రమ్ హంగర్స్ సంస్థ సభ్యులు వెయ్యి మంది రోగి కుటుంబీకులకు ఆంజి చేతుల మీదుగా అన్న వితరణ చేశారు.

అనాథ ఆశ్రమాలకు ఆరు వీల్ చైర్స్ పంపిణీ



చిల్లీస్ అధినేతను సన్మానిస్తున్న ఆటో కార్మికులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజాశక్తి-ఏర్పేడు: చెల్లూరు హరిజనవాడకు చెందిన పుచ్చకాయల కర్రెయ్య(65) మంగళవారం సాయంత్రం గుండెపోటుతో మతి చెందాడు. సమాచారం అందుకున్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్‌రెడ్డి వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. మండల వైసీపీ ఇన్‌ఛార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందించి మతదేహానికి నివాళులర్పించారు. మధు యాదవ్, వేణు యాదవ్, జి.పి.యాదవ్, యుగంధర్, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

భారతదేశాన్ని తల్లిలా గౌరవిద్దాం..!



ప్రజాశక్తి-గూడూరు టౌన్: భారతదేశాన్ని తల్లిలా గౌరవించాలని.. ఆజాది కా అమత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా 'నా భూమి- నా దేశం కార్యక్రమం నిర్వహిస్తున్నాయని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వరప్రసాదరావు ఆధ్వర్యంలో 'నా భూమి- నా దేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ పరిధిలోని పలు విభాగాల అధికారులు, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: విద్యాహక్కు చట్ట ప్రకారం బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని ఎంఈవో-2 ముని సుబ్రమణ్యం తెలిపారు. ఆయన బుధవారం మండలంలోని ఆలత్తూరు దళితవాడలో బడికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉన్న విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు పంపారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ బడుల్లో అందుతున్న సౌకర్యాలను వివరించారు. పిల్లలను బడికి పంపితే ప్రభుత్వం ప్రోత్సాహం కింద అమ్మ ఒడి పథకంలో తల్లికి రూ.14 వేలు ఇస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వనాథ, బాలకష్ణ, సీఆర్పీ లీలాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాగణపతి విగ్రహ ప్రతిష్ట



ప్రజాశకి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పుత్తేరి ఎస్టీ కాలనీలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో మహా గణపతి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. మహాగణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ రామమూర్తి తన సొంత నగదుతో నిర్మించడంతో గిరిజనులు సంతోషం వ్యక్తం చేశారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలోని బుచ్చినాయుడుకండ్రిగ పంచాయతీ పరిధి లక్ష్మీపురం గిరిజన కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను బుధవారం ఎంఈవో రవీంద్రనాథ్ పరిశీలించారు. మండలంలో నాడు-నేడు కింద మొదటి విడతలో 27 పాఠశాలల్లో రూ.5 కోట్లతో పనులు పూర్తయ్యాయని..రెండో విడతలో రూ.6 కోట్లతో 22 పాఠశాలల్లో జరుగుతున్న పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యం దిశగా కృషిచేయాలి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: కళాశాలలో చేరిన విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని.. ఆ దిశగా విద్యనభ్యసించాలని ఎస్ ఆర్ ఎస్ ప్రభుత్వ బాలుర కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ బాలుర కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోపాలరెడ్డి ఆధ్వర్యంలో ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాలలో చేరిన విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఇష్టపడి చదివితే విజయం సాధించవచ్చని తెలిపారు. రాష్ట్ర జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు వి.రవి, తిరుపతి ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల ఆంగ్ల విభాగపు అధిపతి డీవై గౌరీశంకర్, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రఘుపతి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల రాష్ట్ర అధ్యక్షులు టి.నరసింహులు, ఉమ్మడి జిల్లా లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు రాజనాల, పుత్తూరు బాలికల కళాశాల అధ్యాపకులు అపరంజి, ఏకాంబరం ఆచారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నేరం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్ : బాల్య వివాహాలు చేయడం.. ప్రోత్సహించడం నేరమని.. వైసీపీ మండల కన్వీనర్ నాగూర్‌రెడ్డి అన్నారు. బుధవారం బి.వి.పురం సచివాలయం ఆవరణలో అంగన్వాడీ, సచివాలయం సిబ్బందికి బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని, బాలురతో సమానంగా బాలికలను చూడాలని తెలిపారు. అలాగే బాల్య వివాహాలతో కలిగే నష్టాలను వివరించారు. పంచాయతీ కార్యదర్శి ఢిల్లీకుమార్, ప్రగతి సంస్థ మండల కోఆర్డినేటర్ ప్రభాకర్, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


సంపూర్ణ ఆరోగ్యంతోనే లక్ష్యాలు సాధ్యం

- గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్



ప్రజాశక్తి-గూడూరు: సంపూర్ణ ఆరోగ్యంతోనే ఉన్నత లక్ష్యాలు సాధ్యమని.. ప్రతిఒక్కరూ మంచి అలవాట్లతో ఆరోగ్యంగా ఉంటారని ఆర్డీవో కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం మేకనూరు గ్రామంలో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి ఆర్డీవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ ఈ మెడికల్ క్యాంపును వినియోగించుకోవాలని.. గామంలో పలు సమస్యలపై మరోసారి వస్తానని తెలిపారు. మంచి కార్యక్రమాన్ని రూపొందించి గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసిన బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారిని, వైద్య శిబిరానికి దాతగా రతన్ జ్యువెలరీస్ అధినేత అశోక్ కుమార్ మానిష్‌లను అభినందించారు. గూడూరు రూరల్ సీఐ దశరథ రామారావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని.. ప్రధానంగా మంచి అలవాట్లతోపాటు సమాజానికి హాని కలిగించే పనులకు దూరంగా ఉండాలని సూచించారు. సర్పంచ్ రమేష్ యాదవ్ మాట్లాడుతూ బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆత్మకూరు సురేష్ మాట్లాడుతూ మెడికల్ క్యాంపునకు సహకరించిన దాతలకు, సర్పంచి, ఆర్డీవో, కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. డాక్టర్ తనూజ, డాక్టర్ అన్వేష్‌రెడ్డి, సన్రైజ్ నర్సింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

జయంపు అభివృద్ధికి సహకరిస్తా



ప్రజాశక్తి-బాలాయపల్లి: 'మీతోనే ఉంటా.. మీ కోసమే పని చేస్తా.. జయంపు అభివృద్ధికి సహకరిస్తా' అని తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు, బోర్డు ఛైర్మన్, వెంకటగిరి నియోజకవర్గం కన్వీనర్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని జయంపు గ్రామంలో ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, జయంపు సహకార సంఘం అధ్యక్షులు వెందోటి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గంలోని జయంపు గ్రామాన్ని అభివద్ధి చేసేందుకు తాము ఎల్లవేళలా ముందుంటామని తెలిపారు. మల్లాలయ్య గిరిజన కాలనీలో చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి వారిని వెంటనే పాఠశాలల్లో చేర్పించాలని సీడీపీవో శంషాద్ బేగాన్ని ఆదేశించారు. కార్యక్రమంలో బాలాయపల్లి సహకార సంఘం అధ్యక్షుడు పల్లంటి రాంబాబు, జేఏసీ మండల అధ్యక్షులు తాళ్లూరు వెంకట బంగారు ప్రసాద్ చౌదరి, రామ్‌మూర్తి యాదవ్, రాయి దేవిక చౌదరి, తులసీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నైతిక విజయం టీడీపీదే



ప్రజాశక్తి-గూడూరు: గూడూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ నాయకులు, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అభివద్ధిని చూసి జరిగిన వార్డు ఎన్నికల్లో తమ పార్టీ నాయకులే గెలిచారని ఎమ్మెల్యే చెప్పడం విడ్డూరవంగా ఉందన్నారు. నియోజకవర్గంలో మొత్తం జరిగింది 6 వార్డులలో ఎన్నికలు జరగాలి. అందులో ముందుగానే తిమ్మసముద్రం, ఉత్తమ నెల్లూరు ఏకగ్రీవంగా టీడీపీ గెలుచుకుంది. ఎన్నికలు జరిగిన కేశవరం పంచాయతీలో 10 ఓట్లతోను, కొండాపురం పంచాయతీలో 5 ఓట్లతో మాత్రమే ఓడిపోయామని తెలిపారు. అభివద్ధిని చేసుంటే అక్కడ అన్ని ఓట్లు వైసీపీకే పడాలి కదా.. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ చేసిన అభివద్ధి తప్ప నియోజకవర్గంలో ఎక్కడైనా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత జరిగిన అభివద్ధి ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య మాట్లాడుతూ పుంగనూరులో టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పర్యటనలో వైసీపీ మూకలు చేసిన అల్లర్లకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసనలో, వెంకటగిరి మాజీ శాసన సభ్యులపై పెట్టిన అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు పచ్చవ నరసింహనాయుడు, మాజీ కౌన్సిలర్ వాటంబెటి శివ కుమార్, పిల్లెల శ్రీనివాసులు, పెంచలయ్య, చంద్ర మౌళి, కార్యదర్శి అమరయ్య నాయుడు, అలీ హుస్సేన్, రావుల శివప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

మోడీ పాలనలో పెచ్చుమీరిన నిరుద్యోగం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : మోడీ పాలనలో దేశంలో నిరుద్యోగం, పేదరికం పెచ్చుమీరిందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అంగేరి పుల్లయ్య విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు తెగనమ్మడంలో తర్వాత చూపిన మోడీ, నిత్యావసర ధరలను అదుపు చేయడంలో విఫలమయ్యాడని ధ్వజమెత్తారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో బుధవారం బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కరపత్రాలను విడుదల చేశారు. నిరుద్యోగం, పేదరికం, ధరల నియంత్రణపై ఈనెల 30 నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పాలుపంచుకోవాలని పుల్లయ్య పిలుపునిచ్చారు. గంధం మణి, రాజా, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్‌కు మోహిత్‌రెడ్డి ఆర్థిక సాయం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పంచాయతీలోని వైసిపి నాయకుడు గణేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారని, బుధవారం తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్వయంగా గణేష్ నివాసానికి వెళ్లి కలిసి ధైర్యం చెప్పారు. గణేష్ ఆరోగ్యం మెరుగుపడడానికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రూ.30 వేలు, వైసిపి నాయకుడు దయాకర్ రూ.5 వేలు మొత్తం రూ.35 వేలు గురువారం పంచాయతీ అధ్యక్షులు చిలమంద హరికష్ణ, ఉపసర్పంచి బైరెడ్డి రమేష్, జయప్రకాష్ (జేపీ), వార్డు సభ్యులు గోపి, చందు గణేష్ ఇంటికి వెళ్లి అందజేశారు.

ముక్కంటి ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోండి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ఇటీవల మృతి చెందిన శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి డిమాండు చేశారు. ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 14వ తేదీ నరేంద్ర అనే పారిశుధ్య (బదులు) కార్మికుడు విద్యుత్ షాక్ తో మతి చెందాడన్నారు. ఆలయ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే నరేంద్ర మత్యువాత పడ్డారన్నారు. నరేంద్ర మతికి ఎవరు బాధ్యత వహిస్తారని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. నరేంద్ర ఆలయంలో దుర్మరణం చెందితే ఆ తరువాత వచ్చిన దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మతుని కుటుంబాన్ని పరామర్శించక పోవడం బాధాకరమన్నారు. నరేంద్ర ఆలయంలో దుర్మరణం చెందితే సకాలంలో సంప్రోక్షణ చేయలేదన్నారు. ఈ కారణంగా రఘునాథరెడ్డి, శ్రీపాదరావు, రవణమ్మ అనే ఉద్యోగులు మతి చెందారని ఆరోపించారు. అరిష్టం కారణంగానే ఇలా ఈ వరుస సంఘటనలు జరిగాయని బొజ్జల సుధీర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. నరేంద్ర, రఘునాథరెడ్డి, శ్రీపాదరావు, రవణమ్మ కుటుంబాలను ముక్కంటి ఆలయం వారు ఆదుకోవాలని ఆయన డిమాండు చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైసీపీ నేతలు వేసే వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేయవద్దని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో వైసీపీ నేతలు కొందరు ప్రభుత్వ భూములు ఆక్రమించి అక్రమంగా వెంచర్లు వేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ వెంచర్లకు ప్రభుత్వ అనుమతి కూడా లేదన్నారు. ఇలాంటి వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు నష్ట పోతారన్నారు.

వైసీపీ యువజనాధ్యక్షుడిగా దామోదర్ రెడ్డి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : వైసీపీ పట్టణ యువజనాధ్యక్షుడిగా దామోదర్ రెడ్డిని నియమిస్తూ బుధవారం ఎమ్మెల్యే బియ్యపు మదుసూదన్ రెడ్డి నియమించారు. గతంలో యువజన విభాగం అధ్యక్షుడిగా ఉన్న మధు రెడ్డి మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ కావడంతోటి ఆ స్థానం ఖాళీగా ఉంది. దీంతో ఆ పార్టీ స్థాపించిన నాటి నుండి నిబద్ధతతో పని చేస్తున్న దామోదర్ రెడ్డికి పదవి ఇచ్చి ఎమ్మెల్యే గౌరవించారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న తరుణంలో యువత పాత్ర ఎంతో ముఖ్యమనీ, నిబద్దతతో పార్టీ పటిష్టతకు పని చేయాలని ఎమ్మెల్యే బియ్యపు మసూద్ రెడ్డి సూచించారు. విశ్వాసం, నమ్మకంతో పని చేసే వారికి అడగ కుండానే తప్పక పదవులు వరిస్తాయని అన్నారు. అందుకు దామోదర రెడ్డే నిదర్శనమని అన్నారు.

అందరి సహకారంతో పాకాల అభివృద్ధి



ప్రజాశక్తి-పాకాల: మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని, మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు.. అధికారులు సహకరించాలని ఎంపీపీ లోకనాథం అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాన్ని అభివద్ధి చేయాలనే సంకల్పంతో శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటు తుడా నిధులను తీసుకొచ్చి పెడుతున్నారని.. అర్థం చేసుకుని అభివద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ఆయన ఆశయాలను నిలబెట్టాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హుడికి అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు చేపట్టాలని, అధికారుల దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి మాట్లాడుతూ మండలంలో శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొనే కార్యక్రమాలలో అధికారులందరూ విధిగా పాల్గొనాలన్నారు. తహశీల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంతో జిల్లాలోని అన్ని మండలాల కంటే పాకాల మండలంలోనే అత్యధికంగా సర్టిఫికెట్లు మంజూరు చేశామని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ మునీశ్వర్ రెడ్డి ,రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మబ్బునేని రఘుపతి, ఎంపీడీవో ప్రభాకర్, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ వైద్యం విలువైంది

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఫిజియోథెరపీ వైద్యం ఎంతో విలువైందని.. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని.. కేకేసి కళాశాల ఛైర్మన్ కుప్పయ్య శెట్టి, పేర్కొన్నారు. కేకేసీ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి మందిరంలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ కుప్పయ్యశెట్టి, ప్రిన్సిపల్ డాక్టర్ మహేష్, వైస్ ఛైర్మన్ నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ గంజాయి పట్టివేత

ప్రజాశక్తి -గూడూరు : అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులో తీసుకొని వారి వద్ద నుంచి ఎనిమిది కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో డీఎస్పీ రమేష్ తెలిపారు. బుధవారం గూడూరు రెండో పట్టణ పరిధిలోని కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని సెబ్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డీఎస్పీ రమేష్ మాట్లాడుతూ భూదానం టోల్ ప్లాజా వద్ద బుధవారం తెల్లవారుజామున గూడూరు ఎస్సీబీ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో విజయవాడ నుండి తిరుపతి వెళ్లే ఏపీఎస్ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న కేరళ రాష్ట్రానికి చెందిన ప్రస్తుతం బెంగళూరులో నివాసం ఉంటున్న నలుగురు అనుమానితులను అదుపులో తీసుకొని విచారించగా వారి వద్ద 8 కేజీల గంజాయి లభ్యమైందని తెలిపారు. కార్యక్రమంలో సీఐ విజయకుమార్, ఎస్ఐ శేషమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు పరిహారం చెల్లించాలి



ప్రజాశక్తి-కేవీబీపురం: బ్రాహ్మణపల్లి దళితవాడకు చెందిన రాజేంద్ర, శీను, మునిరాజు, వెంకటేశులకు చెందిన గేదెలు బుధవారం విద్యుదాఘాతంతో మృతిచెందాయి. గేదెల మృతితో నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని సీపీఎం కేవీబి పురం మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు డిమాండు చేశారు. గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని పలుమార్లు విద్యుత్తు అధికారుల దష్టికి తీసుకెళ్తున్నా.. పట్టించుకోవడంలేదని ఆయన మండిపడ్డారు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

తెలుగు భాషా వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: ఈనెల 29న వ్యవహారిక భాషా పితామహులు గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా జరుపుకునే తెలుగు భాషా దినోత్సవంలో భాగంగా కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో బుధవారం గిడుగు జయంతి వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు పద్య పఠన, రచన పోటీలను పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు యువశ్రీ మురళి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు వారం రోజుల పాటు రోజుకొక అంశంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి తెలుగు భాషా దినోత్సవం రోజున బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, ఉపాధ్యాయులు ఒబ్బుదేవి ప్రసాద్, లక్ష్మయ్య, వేణుగోపాల్, మాధవీలత, దాసు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ ధర్మారాజుల కల్యాణోత్సవం



ప్రజాశక్తి-ఏర్పేడు: మండలంలోని పాపానాయుడుపేటలో వెలిసియున్న శ్రీ ద్రౌపదీదేవి సమేత ధర్మరాజులస్వామి వారి 153వ వార్షిక కళ్యాణోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఉదయం 5 గంటలకు స్వామివారి అభిషేకం అనంతరం అమ్మవారి కల్యాణోత్సవానికి పట్టు వస్త్రాలను ఊరేగింపుగా వలతూర్ వంశస్థులు సమర్పించారు. చెన్నంపల్లి గ్రామస్థులు సారె అనంతరం అమ్మవారి కళ్యాణం వైభవంగా జరిగింది. సర్పంచ్ లలితా కరుణాకర్, చేనేత సంఘం సభ్యులు అన్నామలై మొదలై, చిన్న సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, హరి, మాధవయ్య, చేరి ఏలుమలై మొదలై, ఎస్ ఎస్ చంద్ర అలియాస్ మేకలత్తూరు చంద్రశేఖర్, అన్నా దొరై మొదలై, మాజీ సర్పంచ్ గోవింద స్వామి మొదలై, గ్రామస్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, TIRUPATI
E.A. No. 17 / 2020
O.E. P.No. 90 / 2014
O.S. P.No. 581 / 2008
B. Mohan Lakshmi, W/o Karunakar Chowdary, ...Petitioner/ Third Party/ Auction Purchaser
Vs
A. Veerabadrachari and others ..... Respondents
NOTICE TO RESPONDENT NO.3 AND 4
R3. M. Subbamma,
SW/o Late M. Balasubramanyam,
R4. M. Chittamma,
W/o Late Prasad Babu,
R3 and R4 residing at 17-6-415, Vesalammagudi Street, Tirupati.
Please take notice that the above E.A. No. 17/2020 posted to 05-09-2023 for your appearance. You shall appear before court either in person or by advocate on 05-09-2023 at 10.30 A.M if you fail to do so the case will be decided in your absence.
S. AKBAR BASHA,
ADVOCATE FOR PETITIONER.

IN THE COURT OF THE HON'BLE IV ADDL., DISTRICT JUDGE, TIRUPATI
Execution Petition No. 77 / 2020
Arbitration Case. No. 15 / 2012
Between:
M/s. Shriram Transport Finance Co., Ltd., Tirupati, rep., by its S.P.A. Holder Padmaraju Prudvi .....Decree Holder
And:
1. V. Gajapathi
2. P. Subramanyam
3. K. Devendran ..... Judgment debtors
NOTICE TO J.Dr No.1 U/o XXI, R 54 C.P.C
To
1. V.Gajapathi, S/o Venkateshan, Gowada Veedhi, Palamangalam South Village, Narayanavanam Mandal, Tirupati District.
Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount in the above Arbitration Case and the above E.P.is posted to your appearance before the above said Hon'ble Court on **20-09-2023 at 10.30 a.m**. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte in your absence.
Hearing Date: 20-09-2023
Time: 10:30AM
(By Order of the Court)
M.N. Mani, B.A.L., B.L.,
Advocate for Petitioner / D. Hr

FORM 127-D(ORDER XLIII, RULE NOTICE)
IN THE HONOURABLE HIGH COURT OF JUDICATURE AT MADRAS
(ORDINARY ORIGINAL CIVIL JURISDICTION)
Arb.O.P. (Comm Div) No. 290 OF 2022
In the matter of Arbitration Conciliation (Amendment) Act, 2015.
Mr. Seshama Naidu Sri Vattikunta & anr ... **Petitioners**
-Versus-
M/s. Electronica Finance Ltd & 3 others ...**Respondents**
TO, **R3.** Mr. Jagadish Vettikunta Seshama, 6-7, 636, Sreepuram Colony, Tirupati (Urban), Tirupati - Chitoor, Tirupati Andhra Pradesh - 517501 **R4.** M/s. V.S.J Industry (Borrower) Represented by its Managing Partners Jagadish Vettikunta Seshama, Seshama Naidu Sri Vattikunta and Lalithavani Vattikunta Having Office at Plot No : 62B, 1DA, Gajulamandayam, Tirupathi, Andhra Pradesh – 517520.
WHEREAS the Petitioners abovenamed has made an application which has been numbered and registered as Arb. O.P.No. (Comm Div) 290 of 2022 for an order that to set aside the Award dated 29-6-2019 which came into effect on 24-7-2019, you are hereby required under Section 34, of the Arbitration and Conciliation Act, 1996, to appear before the Court on the day of 12th day of September, 2023 at 10.30 AM, in the forenoon, to show cause why the said Arb. O.P. (Comm Div) 290 of 2022 should not be Allowed.
M/s. T.M.NAIDU & CO
No.16, KMN Street, RA Puram, Chennai- 28
EMAIL :tmn@lawyer.com Counsel for Petitioners

IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT AND SESSIONS JUDGE cum M.A.C.T. AT : VISAKHAPATNAM
M.O.P. 978/2022
Between:
Bommana Venkata Lakshmi ...Petitioner
And
Salapakshi Ashok & others ...Respondents
NOTICE
To,
R-1: Salapakshi Ashok, S/o.Late Dharmayya, aged about 31 years, R/at D.No.6-84, Gurukulapalem, Yanadhi Colony, Poyya Post, Thottambedu, Chithuru District-517642. (Driver of Maruthi Swift Car bearing Reg. No.AP 26 AX 7593)
Please take notice that the above named petitioner filed the above case against you and others for claiming compensation due to injuries to him in a road accident caused by you and the matter stands posted to **29-08-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **29-08-2023 at 10:30 A.M.** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
M.R.K. APPA RAO, MALLA ANUSHA, & K.PRATYUSHA Advocates,
Visakhapatnam-29. Cell: **9440330968**